కార్లపై పండుగ డిస్కౌంట్

3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమవద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

నిస్సాన్ మ్యాగ్నైట్

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్చేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

అగార్ వుడ్.. ఆమ్దానీ పుల్

- సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు
- నాలుగేండ్లలో అధిక ఆదాయం
- ఈ ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): సువాసనకు.. చక్కని ఆరోగ్యానికి.. గృహోపకరణ వస్తువులకు.. ఇలా ఎన్నో రకాలుగా ఉపయోగపడే 'అగార్ వుడ్' సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అనుకూలమైన వాతావరణం, అధిక ఆదాయం ఇచ్చేది కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఈ పంట సాగును మొదలుపెడుతున్నారు. అటవీ, తోట పంటల సాగులో 'అగార్ వుడ్' రైతులకు సిరులు పండిస్తున్నది. ఇప్పటి వరకు తైవాన్, లావోస్, థాయ్‌లాండ్, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ వంటి దేశాల్లోనే ఈ చెట్లను సాగు చేస్తుండగా..తాజాగా తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సైతం ఈ చెట్లను పెంచడానికి ముందుకొస్తున్నారు.

నాలుగేండ్లకే ఆదాయం..

సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన ఎర్రచందనం, శ్రీగంధం మాదిరే అగార్‌వుడ్. అయితే, ఆ చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు 25 నుంచి 30ఏండ్ల పాటు ఎదురుచూడాలి. అదే అగార్‌వుడ్‌ని సాగుచేస్తే నాలుగేండ్లకే ఆదాయం కళ్లజూడొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి సాగుచేస్తే 40ఏండ్లపాటు పలు రకాలుగా ఈ చెట్టు ఆదాయం తెచ్చిపెడుతుంది. మిగితా చెట్లతో పోలిస్తే అగార్‌వుడ్ చెట్లకు చీడపీడల ప్రభావం ఉండదు. ఈ చెట్లు ఫంగస్‌ను ఆహారంగా మలుచుకొని బలంగా పెరుగుతుంది. నాటిన నాలుగేండ్లకు చెట్టు కాస్త లావు అయ్యాక కాండానికి రంధ్రాలు పెట్టి ఫంగస్‌ను ఎక్కిస్తారు. దీంతో కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలై కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్‌వుడ్ సుగంధ భరితమవుతుంది. అనంతరం ఆ బెరడు తొలగించి సేకరించి చెక్కముక్కలను కిలోల చొప్పున విక్రయిస్తారు. ఒక చెట్టుకు ఆరునెలల్లో సుమారు మూడు కిలోల వరకు చెక్క ముక్కలు వస్తే కిలో ధర రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకూ ఉంటుంది.

అగార్‌వుడ్‌ను ఉపయోగించే ఉత్పత్తులు

- అగరబత్తీలు, ధూపం, అత్తరు తయారీ
- జీడ్స్‌గా దండలు, బ్రెస్‌లెట్లు
- మెడిసిన్, గ్రీన్ టీ పొడి
- గృహోపకరణాలు

నూనెకు డిమాండ్..

అగార్‌వుడ్ చెక్క ముక్కల్ని ప్రాసెస్ చేసి సేకరించే నూనెకు అరబ్ దేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. నాణ్యతను బట్టి లీటరు నూనె ధర రూ.30-70లక్షల వరకు ధర పలుకుతుంది.

జియో దివాళి ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 26: టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తో పాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలాభివృద్ధి

ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేయాలి

సమీక్షలో మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, మేయర్ సుధారాణి

గీసుగొండ, అక్టోబర్ 26: అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని మేయర్ గుండు సుధారాణి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వరంగల్ 15, 16వ డివిజన్లలో శనివారం ఎమ్మెల్యే, మేయర్ గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేతో కలిసి పర్యటించారు. అనంతరం రెడ్డిపాలెంలో స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేషన్ అధికారులతో మొగిలిచెర్ల రైతు వేదికలో సమీక్షించారు. తాగునీటి, పారిశుధ్యం, ప్రజారోగ్యం, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ గ్రామాల్లో గుడుంబా, గంజాయి నిర్మూలనకు పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. నిరంతరం పారిశుధ్య పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు కలుషితం కాకుండా పైపులైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. రెవెన్యూ శాఖలో ఉన్న సమస్యలకు ప్రభుత్వం త్వరలోనే పరిష్కారం చూపనున్నట్లు చెప్పారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో గ్రేటర్ కార్పొరేషన్ ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, డీఎంహెచ్‌వో రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఈఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

17న పూర్వ డిగ్రీ విద్యార్థుల సమ్మేళనం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 26: హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 1972-1975 సంవత్సరాల మధ్య డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నవంబర్ 17న నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి, ప్రముఖ కవి సిరాజోద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. నాడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులందరూ పాల్గొంటారని తెలిపారు. 50 ఏళ్ల తర్వాత ఏర్పాటు చేయనున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అధిక సంఖ్యలో విద్యార్థులు రావడానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న పూర్వవిద్యార్థులు కూడా ఈ సమ్మేళనంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వివరాలకు సిరాజోద్దీన్ 9949710085, నాగేశ్వర్‌రావు 9849432616 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రైతులు నిబంధనలు పాటించాలి

ఖానాపురం,అక్టోబర్ 26: రైతులు పత్తిని విక్రయించే సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఏవో శ్రీనివాస్ సూచించారు. పత్తిని బాగా ఎండబెట్టి తేమశాతం 8 నుంచి 12లోపు ఉండేలా చూడాలన్నారు. పత్తిని మార్కెట్‌కు తరలించే సమయంలో ప్లాస్టిక్ బస్తాల్లో కాకుండా లూజుగా తీసుకెళ్లాలన్నారు. పై సూచనలు రైతులు పాటిస్తేనే సీసీఐ పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు.

మానవ అక్రమ రవాణా నేరం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 26: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణాపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.వెంకన్న హాజరై బాలబాలికలు, మహిళలు, అవయాల అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, లైంగిక వేధింపులు, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ అంశాలపై వివరించారు. అలాగే, 1098, 100, 1930 టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ వసుధ, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, పీసీలు శ్రీనివాస్, రామారావు పాల్గొన్నారు.

పొల్ట్రీ ఫాంలో పీడీఎస్ బియ్యం పట్టివేత

పర్వతగిరి, అక్టోబర్ 26: అన్నారం షరీఫ్ గ్రామంలో రేషన్ బియ్యాన్ని కోళ్లకు దాణాగా వినియోగిస్తున్న సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ మేరకు రూ. 15 వేల విలువైన 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, పౌల్ట్రీ ఫాం యజమాని గొడుగు వినయ్‌పై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ ఎం రంజిత్‌కుమార్ తెలిపారు.

'ఆదివాసీ ఎరుకలకు అన్యాయం'

నిరసన తెలుపుతున్న ఆదివాసీ ఎరుకలులు

కాశీబుగ్గ, అక్టోబర్ 26: రాజ్యాంగం అమలైన నాటి నుంచి ఆదివాసీ ఎరుకల సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతోందని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. కాశీబుగ్గ చౌరస్తాలో శనివారం ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. రాష్ట్రంలో 8 లక్షల జనాభా ఉన్న తాము విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ఫలాలు ఆదివాసీ ఎరుకలకు అందడం లేదన్నారు. ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లకొండ ప్రభాకర్, పులిసేరు సారయ్య, దుగ్యాల రాము, పల్లకొండ హరిబాబు, పులిచేరు వేణు, ఓని సురేశ్, రాయపురం సాంబశివ, పల్లకొండ భిక్షపతి, వినోద్, వంశీ, పోశాలు, రాజేందర్, పులిచేరు సురేశ్, గోపి, సారంగం, కంప శ్రీను, మానుపాటి కృష్ణ, దేవర నవీన్ పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు

నర్సంపేట, అక్టోబర్ 26: ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నర్సంపేట ఎస్సై రవికుమార్ సూచించారు. పట్టణంలో శనివారం శాంతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులు కొట్టేసేందుకు ఫోన్లు చేసి సమాచారం అడుతున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు, ఏటీఎంలు, వ్యక్తిగత సమాచారం అందించొద్దని సూచించారు. ఎలాంటి ఘటనలు జరిగినా వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు.

యువకుడికి గాయాలు

పర్వతగిరి, అక్టోబర్ 26: మండలకేంద్రం శివారులోని దేవీలాల్‌తండా వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బూరుగుమళ్ల శివారు చింతకుంటతండాకు చెందిన మాలోత్ గాయపడ్డాడు. విజేందర్ బైక్‌పై వస్తూ అదుపుతప్పి పడిపోడంతో తల, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

బాల కార్మికుల నిర్మూలన అందరి బాధ్యత

పర్వతగిరి, అక్టోబర్ 26: బాల కార్మికుల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై బీ ప్రవీణ్ అన్నారు. మారి స్వచ్ఛంద సంస్థ ప్రజ్వల్ సహకారంతో శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ముద్రించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి ప్రకాశ్‌రావు, పాలకవర్గం సభ్యులు రాధిక, ప్రాజెక్టు కోఆర్డినేటర్ అక్కల రమేశ్, ప్రాజెక్టు సిబ్బంది భద్రూనాయక్, స్కైలాబ్‌బాబు సుజాత, వెంకన్న, వేణు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు



ఏరియ ప్రేక్షకుల కొరికపై
నేడే చూడండి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.15,6.15
ఏషియన్ లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
11.30,2.30,6.30,9.30



నేడే చూడండి
దిల్
70 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30





సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00	స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00	ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,6.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15	తాజ్‌మహల్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
పెన్నేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్	వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్
అంజలి - సికింద్రాబాద్ 11.00,9.00	11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM	Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
అమర్ దివిమూవీస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35	Cinepolis క్రుధ - శాలిబండ 12.00,5.20PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15	MOVIETIME ప్లాజమేమ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
INOX బనాక్ - బంజారాహిల్స్ 2.15,10.40PM	MOVIETIME ప్రైమూవీ - సనత్‌నగర్ 2.00,1.00PM
INOX జి.ఎస్.ఎమ్ - మణినగర్ 12.00,4.50,10.40PM	MOVIETIME ప్లాజమేమ్ - గచ్చిబౌలి 2.00,7.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00AM,10.40PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.20,7.35PM
INOX పత్వవెక్షిప్ మాల్ - కవాడిగూడ 2.15,10.40PM	LIBERTY CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.15AM,6.15PM
INOX అశోక ఎ/సి - వైజంక్షన్ 11.30AM,8.00PM	ASIAN CITY పీవీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,4.40PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM	GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM	ASIAN ఏషియన్‌రాఖీ - కాప్రా 10.40AM,4.25PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM	పీవీఆర్ ఫ్లైమాక్స్ ఎ/సి - కొంపల్లి 10.45AM,7.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.20,10.10PM	మురళి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.30AM,7.40PM
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM	మురళి సినిమాస్ - ఐడీఎల్ 4.30AM,10.20PM
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 2.00,7.55PM	మురళి సినిమాస్ - చందానగర్ 11.30AM,7.40PM
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 11.10AM,7.55PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00AM,7.20PM
PVR బికాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM	లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.30AM,8.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 12.20,8.10PM	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00AM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM	అమర్ దివిమూవీస్ - ఆర్.సి.పురం 10.45AM,7.30PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM	జెపి ఎ/సి - చందానగర్ 10.45AM,10.35PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 11.00AM,8.15PM	GLOBAL CINEMAS LLP

NOW SHOWING



3D హిందీ వెర్షన్
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
Cinepolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 1.00,2.30,6.00,7.30,8.30,11.0,11.10
Cinepolis లులూ ఎ/సి - కూకట్‌పల్లి 5.55PM
Cinepolis క్రుధ-శాలిబండ 12.30,1.10,3.00,3.40,5.30,6.10,8.00,8.40,10.30,11.10PM
INOX MP - మణినగర్ 10.10,4.05,10.00
INOX పత్వవెక్షిప్ మాల్ - కవాడిగూడ 4.20PM
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 3.45PM
PVR పీవీఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20PM

2D హిందీ వెర్షన్
ఏషియన్ పుష్ప - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 11.00PM

2D తెలుగు వెర్షన్
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00PM
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00PM
GPR కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30
MOVIETIME ప్లాజమేమ్ - సనత్‌నగర్ 11.00AM

3D ఇంగ్లీష్ వెర్షన్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15,9.15PM
శ్రీసాయిరామ్-మల్కాజిగిరి 6.30,9.45PM
AMB ఎఎంబి-గచ్చిబౌలి 10.20,12.45,3.10,4.55,5.35,8.00,10.00,10.25PM
ఎఎఎ-అమీర్‌పేట్ 11.05,1.55,7.35,10.30PM
PRASADS ప్రసాద్ మల్టిప్లెక్స్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15PM
అమీర్ దివిమూవీస్ - ఆర్.సి.పురం 11.30,1.45,7.30
MOVIETIME ప్లాజమేమ్ ఎ/సి - అమీర్‌పేట 1.30PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 12.00,2.40,5.15,7.45,11.20
క్రుధ మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,3.30,5.00,10.00
Cinepolis లులు మాల్-కూకట్‌పల్లి 12.00,2.30,5.00,7.30,10.00
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 12.00,12.45,2.30,5.00,5.45,7.30,10.00,10.45PM
CCPL - మల్కాజ్‌గిరి 12.00,1.00,2.30,5.00,7.30,10.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.30,3.00,8.00,10.30
మురళి సినిమాస్ - చందానగర్ 5.00,7.30,10.00PM
మురళి సినిమాస్ - బాలానగర్ 5.00,7.30,10.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30,10.00PM
మురళి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00
INOX బనాక్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.45,2.00,8.05,10.40
INOX అశోక - వైజంక్షన్ 12.20,2.55,5.30,8.05,10.40
INOX GSM - మణినగర్ 11.20,2.40,4.30,9.40,10.40
INOX పత్వవెక్షిప్ మాల్ - కవాడిగూడ 11.10,1.45,6.55,9.30
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,11.00,12.45,2.00,5.00,6.30,8.00,9.15,11.00PM
MOVIETIME ప్లాజమేమ్-గచ్చిబౌలి 10.00,12.30,2.30,3.00,5.30,8.00,10.30
పీవీఆర్ పీవీఆర్ ఎ/సి - ఆర్.సి.పురం 1.40PM
ASIAN ఎంక్యూబ్- అత్